యువ
# వెలుగు
యువ వెలుగు - ప్రజల వెలుగు | PRGI:- TGTEL/26/A6429 | తెలుగు దిన పత్రిక
www.yuvavelugu.com | yuvaveluguepaper.com | yuvavelugu tv
తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ ఎడిటర్: పి.మహేష్ గౌడ్ సంపుటి : 1 సంచిక : 03 శుక్రవారం, సెప్టెంబర్ 04, 2026 , పేజీలు - 04 వెల: 3/-

యువ వెలుగు
తెలుగు దిన పత్రికలో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను
మండలం | నియోజకవర్గం | జిల్లా
వారీగా రిపోర్టర్లు కావలెను
మీ ప్రాంతంలో జరిగే వార్తలను మా పత్రికలో ప్రచురించడానికి అవకాశం.
సంప్రదించవలసిన నెంబర్
9908 502 602

## మంత్రివర్గం నుంచి
# కొండా సురేఖ ఔట్..?

**మంత్రివర్గం నుంచి ఉద్వాసన**

- రాజీనామాకు నిరాకరించిన సురేఖ
- బర్తరఫ్ నిర్ణయం తీసుకున్న రేవంత్
- గవర్నర్‌కు సిఎం రేవంత్ రెడ్డి లేఖ
- సిఎం నిర్ణయానికి హైకమాండ్ ఓకే..
- చిన్నారెడ్డి పైనా కాంగ్రెస్ పార్టీ వేటు



**హైదరాబాద్,సెప్టెంబర్ 3 :** తెలంగా ణ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఊహించిన పరిణామమే చోటుచేసుకుంది. కొండా సురేఖ రాజీనామాకు నిరాకరించడంతో, ఆమెను మంత్రివర్గం నుంచి తక్షణమే తొలగిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఆమెను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేసేందుకు ప్రతిపాదించిన అధికారిక సిఫార్సు లేఖను సీఎంఓ ఇప్పటికే గౌరవ గవర్నర్‌కు పంపించింది. కొంత కాలంగా కొండా సురేఖ వ్యవహారశైలి ప్రభుత్వానికి, పార్టీకి ఇబ్బందికరంగా మారింది. సీఎం రేవంత్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. చివరికి సీఎం కుటుంబసభ్యులను టార్గెట్ చేయడం, కొండా సురేఖ కుమార్తె సీఎంపై వ్యక్తిగత విమర్శలు చేయడంతో పరిస్థితి చేయి దాటిపోయింది. పీసీసీ క్రమశిక్షణా కమిటీ పదవుల నుంచి తప్పించాలని సిఫారసు చేయడంతో హైకమాండ్ ఈ నిర్ణయం తీసుకుంది. ఇదే సమయంలో మిగతా2లో...



## ఇరాన్‌ను అణుశక్తిగా మారకుండా
# నిరోధిస్తాం

● ఏ దేశమూ ఇరాన్‌కు సహాయం చేయకూడదు ● ఇరాన్‌కు సాయం చేసే దేశాలపై ఆంక్షలు విధిస్తాం ● ఇరాన్‌తో వాణిజ్యంపై భారత్‌కు అమెరికా హెచ్చరిక! ● మోదీ, ఇరాన్ అధ్యక్షుడు భేటీ నేపథ్యంలో వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 3 :** ఇరాన్‌తో భారత్ వాణిజ్య ఒప్పందం కుదుర్చు కోబోతోందన్న వార్తలను అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కొట్టిపారేశారు. అయితే, అమెరికా ఆంక్షలను తప్పించుకో వడానికి ఇరాన్‌కు ఏ దేశం సహకరించినా, ఆ దేశం కూడా తీవ్రమైన ఆంక్షలను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన గట్టిగా హెచ్చరించారు. కిర్గిజ్‌స్థాన్‌లోని బిష్కెక్‌లో జరిగిన 26వ షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) శిఖరాగ్ర సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్‌తో భేటీ అయిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు అంతర్జాతీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. "భారత్, ఇరాన్ మధ్య వాణిజ్య ఒప్పందం ఉందని నేను అనుకోవడం లేదు" అని రూబియో మిగతా2లో...

## ఉద్యమాల ఖిల్లా నుంచే..
# గులాబీ గర్జన



**హైదరాబాద్,సెప్టెంబర్ 3 :** సాగర్ ఎడమ కాలువ ఆయకట్టు రైతులకు నీటి విడుదల షెడ్యూల్‌ను ఈ నెల 14లోపు ప్రకటించాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మిగతా2లో...

## మోదీని కలిసి తెలంగాణ
# హక్కులు అడగాలి

● కేంద్ర నిధులు, ప్రాజెక్టులపై ప్రశ్నించాలి
● బీజేపీకి మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్



**హైదరాబాద్,సెప్టెంబర్ 3 :** తెలంగాణలో బీజేపీ నేతలు తమ పార్టీలోని అంతర్గత విభేదాలను కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. రాష్ట్ర ప్రయోజనాలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే హైదరాబాద్‌లో కూర్చొని రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించడం కాకుండా ఢిల్లీకి వెళ్లి ప్రధాని నరేంద్ర మోదీని నిలదీయాలని సవాల్ చేశారు. తెలంగాణకు కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, అనుమతులపై బీజేపీ నేతలు ఎందుకు మాట్లాడటం లేదని పొన్నం ప్రశ్నించారు.

మిగతా2లో...

## కేబినేట్‌లో బీసీ వర్గానికి
# ప్రాధాన్యత..

● సురేఖ, చిన్నారెడ్డి స్థానంలో కొత్త వారికి చాన్స్ ● ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్‌గా గద్వాల విజయ లక్ష్మి ● రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా నెరెళ్ల శారద ● కుడా ఛైర్ పర్సన్‌గా గుండు సుధారాణికి చాన్స్ ● బీసీ వర్గానికి చెందిన మహిళలకు అవకాశం




## ప్రపంచ స్థాయి
# స్పోర్ట్స్ హబ్‌గా చెన్నై

- మోటార్‌స్పోర్ట్స్ సిటీ"ని ఏర్పాటు
- చెన్నై నగరం వేదికగా ఒలింపిక్స్
- సీఎం విజయ్ సంచలన ప్రకటన




## 9 రోజుల్లోనే రూ.9వేల కోట్ల
# రైతుభరోసా చెల్లించాం

**- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**హైదరాబాద్,సెప్టెంబర్ 3 :** తమ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 9 రోజుల్లోనే రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు రూ.36 వేల కోట్ల నిధులను రైతుభరోసా కింద రైతులకు అందించినట్లు ఆయన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఆర్ఎస్ చార్జ్ షీట్ కాదని, పదేళ్ల రైతు వ్యతిరేక పాలనపై ప్రజల చార్జ్‌షీట్‌కు ఆ పార్టీ సమాధానం మిగతా2లో...

## ఎస్ఐఆర్‌లో ఆ భాద్యత మాత్రమే
# బిఎల్ఎలది: హైకోర్టు



**న్యూఢిల్లీ: సెప్టెంబర్ 3 :** దేశ రాజధాని ఢిల్లీలో ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) సందర్భంగా ఎన్యూమరేషన్ ఫారాల్లో ధ్రువీకరించలేని తప్పుడు వివరాలకు రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్ల(బిఎల్ఏ)ను బాధ్యులుగా చేయలేమని

మిగతా2లో...

## నేనేం తప్పు చేయకున్నా.. నన్ను బర్తరఫ్
# చేశారు: కొండా సురేఖ



**హైదరాబాద్,సెప్టెంబర్ 3 :** తానింకా రాజీనామా చేయలేదని మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఎఐసిసి మల్లిఖార్జున ఖర్గేకు వివరణ ఇచ్చినా..తనను బలి చేయడం బాధాకరమని అన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ..అధిష్టానానికి రాసిన లేఖను విడుదల చేస్తున్నానని, తన వివరణ అడగకుండానే తనను మిగతా2లో...

# ఇరాన్‌ను అణుశక్తిగా మారకుండా నిరోధిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఓ ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు. అయితే, ప్రపంచంలోని చాలా దేశాలు తమ విదేశాంగ విధానాలను స్వతంత్రంగా రూపొందించుకుంటాయని, ఇరాన్‌తో సంప్రదింపులు జరుపుతాయని ఆయన అంగీకరించారు. అవసరమైనప్పుడు ఇరాన్ ప్రభుత్వ ప్రతినిధులతో తాము కూడా చర్చలు జరిపినట్లు ఆయన గుర్తుచేశారు. అదే సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గతంలో చేసిన హెచ్చరికను రూబియో పునరుద్ఘాటించారు. "అమెరికా ఆంక్షలను తప్పించుకోవడానికి ఇరాన్‌కు ఏ దేశం సాయం చేయకూడదు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడానికి, అణ్వాయుధాన్ని నిర్మించడానికి అవసరమైన ఆదాయాన్ని సమకూర్చుకునే మార్గాలను ఇరాన్‌కు కల్పించకూడదు. ఒకవేళ ఏవైనా దేశాలు అలా చేస్తే, వాటిపై కూడా మేము ఆంక్షలు విధించాల్సి వస్తుంది" అని రూబియో హెచ్చరించారు. ట్రంప్ యంత్రాంగం ప్రధాన లక్ష్యం ఇరాన్‌ను అణ్వాయుధ శక్తిగా మారకుండా నిరోధించడమేనని రూబియో స్పష్టం చేశారు. "అధ్యక్షుడిగా ట్రంప్ ఉన్నంత కాలం ఇరాన్‌ను అణ్వస్త్ర దేశంగా మారేందుకు ఎప్పటికీ అనుమతించం" అని ఆయన అన్నారు. ఇరాన్‌పై ఒత్తిడి తెచ్చేందుకు ప్రాథమికంగా ఆర్థిక ఆంక్షలను ఉపయోగిస్తామని, అయితే అవసరమైతే సైనిక చర్యకు కూడా వెనుకాడబోమని ఆయన తెలిపారు. ఇరాన్ తన ఆర్థిక వనరులను దేశ ప్రజల సంక్షేమానికి కాకుండా ఉగ్రవాదం, అణ్వాయుధాల కోసమే ఖర్చు చేస్తోందని రూబియో ఆరోపించారు. గత ఆరు నెలలుగా పశ్చిమాసియాలో అమెరికా, ఇరాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇటీవలి వారాల్లో ఇరు దేశాల మధ్య ఘర్షణలు పెరిగాయి. ఇరాన్ లక్ష్యాలపై రాత్రికి రాత్రే భారీ దాడులు చేశామని, అవసరమైతే మరోసారి దాడికి సిద్ధంగా ఉన్నామని అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. మరోవైపు, ఇరాన్ కూడా వెనక్కి తగ్గడం లేదు. తమ దేశం యుద్ధరంగంలో, దౌత్యపరంగా, ఆర్థిక దిగ్బంధనాన్ని ఎదుర్కోవడంలో కొత్త వ్యూహాన్ని అవలంబించిందని ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రటరీ మొహసెన్ రెజాయీ హెచ్చరించారు. తమ కొత్త వ్యూహం అమెరికా పునాదులను కదిలిస్తుందని ఆయన వ్యాఖ్యానించారు.

# మంత్రివర్గం నుంచి కొండా సురేఖ ఔట్..?

(మొదటి పేజీ తరువాయి)

పరిపాలనాపరమైన, నామినేటెడ్ పదవుల్లో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు. తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్‌గా ఉన్న డాక్టర్ జి. చిన్నారెడ్డి నియామకాన్ని రద్దు చేస్తూ సీఎం నిర్ణయం తీసుకున్నారు. ఆయన స్థానంలో గ్రేటర్ హైదరాబాద్ మాజీ మేయర్, కేకే కుమార్తె గద్వాల్ విజయలక్ష్మిని ప్రణాళికా సంఘం నూతన వైస్ ఛైర్‌పర్సన్‌గా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు.మహిళా సంబంధిత రంగాలు, అభివృద్ధి సంస్థలకు కూడా నూతన సారథులను ప్రకటిస్తూ ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ నూతన ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారద నియామకానికి సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన సీనియర్ నేత శారదకు ఈ కీలక బాధ్యతలు అప్పగించడం ద్వారా ఆ వర్గానికి పెద్దపీట వేసినట్లయింది. మరోవైపు ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి సంబంధించి కీలకమైన కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పీఠాన్ని కూడా భర్తీ చేశారు. మాజీ రాజ్యసభ సభ్యురాలు గుండు సుధారాణిని కుడా ఛైర్‌పర్సన్‌గా నియమిస్తూ సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. కొండా సురేఖను తప్పించినందున ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయంలో సుధారాణికి ఈ ప్రాధాన్యత ఇచ్చారు. కేబినెట్ నుంచి కొండా సురేఖ తొలగింపు మరియు నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియ రాష్ట్ర రాజకీయంలో సంచలనంగా మారింది. ప్రభుత్వ నిర్ణయంపై కొండా సురేఖ వర్గీయుల ప్రతిస్పందన ఎలా ఉండబోతుందనేది ఆసక్తికరంగా మారగా, రేవంత్ రెడ్డి మాత్రం తన నిర్ణయాలతో పాలనపై మరియు పార్టీపై తనకున్న పూర్తి పట్టును స్పష్టం చేశారు. రాజీనామా చేయాలని అధిష్ఠానం సూచించినా వెనక్కి తగ్గని కొండా సురేఖపై నేరుగా బర్తరఫ్ వేటు వేయడం, అదే సమయంలో కీలక నామినేటెడ్ పోస్టులను నింపడం ద్వారా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తన రాజకీయ, పరిపాలనా ముద్రను బలంగా చాటుకుంది. సురేఖ న్యూఢిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసి, తనపై తీసుకున్న క్రమశిక్షణా చర్యలను తీవ్రంగా ప్రశ్నించిన మరుసటి రోజే ఈ పరిణామం చోటుచేసుకుంది. క్రమశిక్షణా రాహిత్యం ఆరోపణలపై పార్టీ చర్య తీసుకోవాలనుకుంటే, ముందుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే 'షో–కాజ్ నోటీసు' (వివరణ కోరే నోటీసు) జారీ చేయాలని ఆమె వాదించారు. ముఖ్యమంత్రి, ఇతర కాంగ్రెస్ నాయకులపై సురేఖ కుమార్తె సుస్మితా పటేల్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో, సురేఖపై చర్యలు తీసుకుంది. ఈ వ్యవహారం ఇప్పుడు ముఖ్యమంత్రికి, కొండా కుటుంబానికి మధ్య ప్రత్యక్ష ఘర్షణగా మారింది.ఇదిలా ఉండగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఢిల్లీ పర్యటన ముగించుకుని ఈ సాయంత్రం హైదరాబాద్‌కు తిరిగి వస్తున్నారు. ఆయన శంషాబాద్ విమానాశ్రయం నుండి నల్గొండ క్రాస్ రోడ్స్‌కు చేరుకుని, అక్కడ చంచల్‌గూడ–సంతోష్ నగర్ స్టీల్ ఫ్లైఓవర్‌ను ప్రారంభిస్తారు. అనంతరం అక్కడే జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు.

# కేబినేట్‌లో బీసీ వర్గానికి ప్రాధాన్యత..

**హైదరాబాద్,సెప్టెంబర్ 3 :** రాష్ట్ర ప్రభుత్వం రెండు కీలక పదవుల్లో కూడా మార్పులు చేసింది. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుండి జి. చిన్నారెడ్డిని తొలగించి, ఆ స్థానంలో హైదరాబాద్ మాజీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని నియమించారు. అలాగే, తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ నూతన ఛైర్‌పర్సన్‌గా నెరెళ్ల శారద నియమితులయ్యారు. తెలంగాణ కాంగ్రెస్‌లో క్రమశిక్షణకు సంబంధించిన వివాదం నడుస్తున్న తరుణంలో ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే టి. మేఘా రెడ్డిపై చేసిన వ్యాఖ్యల కారణంగా చిన్నారెడ్డి కూడా విమర్శల పాలయ్యారు.

కొండా సురేఖ తన పైన చర్యల సమయంలో బీసీ కార్డు తెర మీదకు తెచ్చారు. దీంతో.. చిన్నారెడ్డి పైనా చర్యలు వెంటనే తీసుకున్నారు. ఇదే సమయంలో బీసీ వర్గానికి ప్రాధాన్యత ఇస్తూ వీరి స్థానంలో కొత్త నియామకాలు చేపట్టారు.

చిన్నారెడ్డి స్థానంలో సీనియర్ నేత కేకే కుమార్తె గద్వాల విజయ లక్ష్మికి ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ గా బాధ్యతలు అప్పగించారు.

తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా నెరెళ్ల శారద ను నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. సురేఖ ను బర్తరఫ్ చేయటంతో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మాజీ రాజ్యసభ సభ్యురాలు గుండు సుధారాణిని కాకతీయ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (కుడా) ఛైర్ పర్సన్ గా నియమించారు. ఇక.. సురేఖ స్థానంలో కేబినెట్ లోకి బీసీ వర్గానికి చెందిన మహిళకు అవకాశం ఇవ్వనున్నారు. ఈ స్థానంలో కొత్త మంత్రి గా ఎవరికి అవకాశం దక్కుతుందనేది ఆసక్తి గా మారింది. ఇక.. ఢిల్లీ కేంద్రంగా జరిగిన చర్చల్లో వీరిద్దరి పైనా చర్యలు తీసుకోవాలని రేవంత్ పట్టు బట్టినట్లు తెలుస్తోంది. ఫలితంగా హైకమాండ్ ఆమోదంతో వేటు వేసారు.

# పరకాల నుంచి సీఎం పోటీ చేయాలి

**రేవంత్ రెడ్డికి సవాల్ విసురుతున్నా**
**నా తల్లికి అన్యాయం జరిగింది**
**బర్తరఫ్ నన్ను తీవ్రంగా బాధించింది**
**మా అమ్మ గొంతును ఎవరూ నొక్కలేరు**
**సురేఖ కుమార్తె కొండా సుస్మిత ఫైర్**

**హైదరాబాద్,సెప్టెంబర్ 3 :** తెలంగాణ మంత్రివర్గం నుంచి కొండా సురేఖను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బర్తరఫ్ చేయడం రాజకీయంగా పెను సంచలనం సృష్టించింది. ఈ నిర్ణయంపై సురేఖ కుమార్తె సుస్మిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తన తల్లికి అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆమె శాపనార్థాలు పెట్టారు. తల్లి బర్తరఫ్‌పై స్పందించిన సుస్మిత "నా తల్లికి అన్యాయం జరిగింది. ఆమె పట్ల అనుసరించిన తీరు నన్ను తీవ్రంగా బాధించింది. మా అమ్మ గొంతును ఎవరూ నొక్కలేరు. నేను రేవంత్ రెడ్డిని శపిస్తున్నాను" అని వ్యాఖ్యానిం చారు. అంతేకాకుండా, "నా తల్లి ప్రాతినిధ్యం వహిస్తున్న పరకాల నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని రేవంత్ రెడ్డికి సవాల్ విసురుతున్నాను" అని పేర్కొన్నారు. గతంలో తాను చేసిన వ్యాఖ్యలు కేవలం వ్యక్తిగత హోదాలో ఒక వ్యక్తిని ఉద్దేశించినవే తప్ప, ఏ పార్టీకి వ్యతిరేకం కాదని ఆమె స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడికి



సంబంధించిన ఓ షెల్ కంపెనీకి తక్కువ ధరకు విలువైన భూములను కేటాయించారని సుస్మిత చేసిన ఆరోపణలతో ఈ వివాదం మొదలైంది. దీనికి తోడు, టికెట్ల కేటాయింపులో నగదు ప్రమేయం ఉందంటూ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యలు ఈ దుమారాన్ని మరింత పెంచాయి. ఈ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్ఠానం జోక్యం చేసుకుని, కొండా సురేఖ తొలగింపునకు ఆమోదం తెలిపింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించడంతో పాటు, చిన్నారెడ్డి నియామకాన్ని కూడా రద్దు చేశారు. ఈ మేరకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాకు సిఫార్సులు పంపారు. తన కుమార్తె చేసిన వ్యాఖ్యలతో తనకు ఎటువంటి సంబంధం లేదని కొండా సురేఖ గతంలోనే ప్రకటించినప్పటికీ, ఆమెపై వేటు తప్పలేదు.

# ప్రపంచ స్థాయి స్పోర్ట్స్ హబ్‌గా చెన్నై

**చెన్నై,సెప్టెంబర్ 3 :** తమిళనాడు రాజధాని చెన్నైను ప్రపంచ స్పోర్ట్ హబ్‌గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ముఖ్యమంత్రి విజయ్ అసెంబ్లీ వేదికగా వెల్లడించారు. తమిళనాడు స్పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో ఒలింపిక్ సిటీని అభివృద్ధి చేస్తామని సిఎం ప్రకటించారు. దీని కోసం పటిష్టమైన ప్రణాళికను రూపొందిస్తామన్నారు. అధునాతన సౌకర్యాలతో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి చెన్నైని ప్రపంచ ఒలింపిక్ నగరంగా అభివృద్ధి చేస్తామన్నారు. అంతేగాక ఫార్ములా వన్ రేసుల కోసం చెన్నై నగరాన్ని సిద్ధం చేస్తామన్నారు. ప్రపంచ స్థాయి మోటార్ స్పోర్ట్ పోటీలు జరిగేలా ట్రాక్‌లను నిర్మిస్తామని తెలిపారు. రానున్న రోజుల్లో చెన్నైని ప్రపంచ క్రీడా నగరంగా మార్చడమే లక్షంగా ముందుకు సాగుతామని సిఎం ప్రకటించారు.

# ఉద్యమాల ఖిల్లా నుంచే.. గులాబీ గర్జన

(మొదటి పేజీ తరువాయి)

నిర్దేశిత గడువులోగా షెడ్యూల్ ప్రకటించకపోతే కోదాడ నుంచి హాలియా వరకు వేలాది మంది రైతులతో పాదయాత్ర చేపడతానని హెచ్చరించారు. గురువారం మిర్యాలగూడలో బిఆర్ఎస్ నిర్వహించిన రైతు మహాధర్నాలో ఆయన మాట్లాడారు. నాగార్జునసాగర్‌లో నీటి నిల్వలు ఉన్నప్పటికీ ఎడమ కాలువ ఆయకట్టు రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం కాలయాపన చేస్తోందని కెటిఆర్ విమర్శించారు. ఎన్ని తడులు నీరు విడుదల చేస్తారు.. ఎప్పుడెప్పుడు విడుదల చేస్తారు. వారబందీ విధానం అమలు చేస్తారా అనే అంశాలపై స్పష్టమైన షెడ్యూల్ ప్రకటించాలని కోరారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్నప్పటికీ రైతుల సాగునీటి సమస్యను పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. 2003లో సాగర్ ఎడమ కాలువకు నీటి విడుదల కోసం కెసిఆర్ పాదయాత్ర చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ.. ఇప్పుడు రైతుల సమస్యలను తెలుసుకునేందుకు తాను కూడా పాదయాత్ర చేస్తానన్నారు. కాంగ్రెస్‌కు ఎన్నికల్లో భారీ మెజార్టీ ఇచ్చిన ఉమ్మడి నల్గొండ జిల్లా రైతులను ప్రభుత్వం మోసం చేస్తోందని కేటీఆర్ విమర్శించారు. సాగర్ ఎడమ కాలువ ఆయకట్టు రైతులకు న్యాయం జరిగే వరకు బిఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# మోదీని కలిసి తెలంగాణ హక్కులు అడగాలి

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సిన బాధ్యత తెలంగాణ బీజేపీ నేతలపై ఉందన్నారు. తెలంగాణ ప్రజల కోసం పోరాడే దమ్ము చూపించాలని సూచించారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు కేంద్రం నుంచి నిధులు, ప్రాజెక్టులు మంజూరవుతున్న తీరును తెలంగాణ విషయంలో ఎందుకు అమలు చేయడం లేదో ఆ పార్టీ నేతలు సమాధానం చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తేనే రాజకీయ ఉనికి కాపాడుకోవచ్చని భావించడం సరికాదన్నారు. ప్రతిపక్షంగా నిర్మాణాత్మకంగా వ్యవహరించి రాష్ట్ర హక్కుల కోసం కేంద్రాన్ని ప్రశ్నించాలని సూచించారు. గతంలో పదేళ్ల పాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వం అనేక బకాయిలు పెట్టినప్పుడు బీజేపీ నేతలు ఎందుకు ప్రశ్నించలేదని పొన్నం నిలదీశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికప్పుడు చెల్లింపులు చేస్తూ పాత బకాయిలను కూడా పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తోందన్నారు. తెలంగాణకు సంబంధించిన అనేక హామీలు, నిధులు, ప్రాజెక్టులు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయని మంత్రి ఆరోపించారు. రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన పన్నుల వాటా కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రాన్ని డిమాండ్ చేస్తోందన్నారు. తెలంగాణకు పెండింగ్‌లో ఉన్న మెట్రో రైల్, నవోదయ విద్యాలయాలు, కేంద్ర పాఠశాలలు, రీజినల్ రింగ్ రోడ్ తదితర ప్రాజెక్టులకు వెంటనే అనుమతులు, నిధులు మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం తెలంగాణ బీజేపీ నేతలు ఢిల్లీకి వెళ్లి ప్రధాని మోదీని కలిసి నిధులు, ప్రాజెక్టులపై స్పష్టమైన హామీ తీసుకురావాలని పొన్నం ప్రభాకర్ సూచించారు.

# రి రోజుల్లోనే రూ.రివేల కోట్ల రైతుభరోసా చెల్లించాం

(మొదటి పేజీ తరువాయి)

చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రైతు వినాశనం జరిగితే కాంగ్రెస్ రెండున్నరేళ్లలో రైతు వికాసం జరిగిందని ఆ ప్రకటనలో గుర్తు చేశారు.రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదన్నారు. 20142018 వరకు రైతుబంధు అనే పథకమే లేదని బీఆర్ఎస్ నాయకులు గుర్తు చేసుకోవాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. రైతుబంధు ప్రారంభించిన తర్వాత కూడా ప్రతి విడత నిధుల కోసం రైతులు నెలల తరబడి ఎదురుచూడాల్సి వచ్చిందని తెలిపారు. రూ.6 వేల కోట్లతో మొక్కజొన్న, రూ.2 వేల కోట్లతో జొన్నలు కొనుగోలు చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని అన్నారు. రైతుకు పెట్టుబడి సాయంతో పాటు 42.16 లక్షల మంది రైతులకు రైతుబీమా ద్వారా రక్షణ కల్పిస్తున్నామని చెప్పారు. రైతు బీమాతో పాటు పంటల బీమాను కూడా అందుబాటులోకి తీసుకువచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు.

# ఎస్ఐఆర్‌లో ఆ భాధ్యత మాత్రమే బిఎల్ఎలది: హైకోర్టు

(మొదటి పేజీ తరువాయి)

ఏజెంట్లు ఓటరు ఫోటో వంటి ధ్రువీకరించగల సమాచారానికి మాత్రమే బాధ్యత వహిస్తారని జస్టిస్ అమిత్ బన్సాల్ పేర్కొన్నారు. ఎన్యూమరేషన్ ఫారాల్లోని అన్ని వివరాలను తాము వ్యక్తిగతంగా ధ్రువీకరించాలని హామీ ఇస్తూ బిఎల్ఎలు వ్యక్తిగత అంటర్‌టేకింగ్ ఇవ్వాలన్న నిబంధనను పిటిషనర్లు హైకోర్టులో సవాలు చేశారు. ఈ మేరకు ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్, డిపిసిసి బూత్ మేనేజింగ్ కమిటీ చైర్మన్ పిటిషన్లు వేశారు. ఎన్యూమరేషన్ ఫారంలో నమోదు చేసే సమాచారం మొత్తం సంబంధిత ఓటరుకే ప్రత్యేకంగా తెలిసినదని, బిఎల్ఎ పాత్ర కేవలం ఓటరుకు సహాయం చేయడానికే పరిమితమని పిటిషనర్లు వాదించారు. అందువల్ల ఆ వివరాలన్నింటినీ బిఎల్ఎ వ్యక్తిగతంగా ధ్రువీకరించాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.దీనిపై హైకోర్టు విచారణ జరిపి, ఎన్యూమరేషన్ ఫారంలోని మొత్తం సమాచారానికి బిఎల్ఎను బాధ్యుడిగా చేయలేమని, ఆ సమాచారాన్ని బిఎల్ఏ ధ్రువీకరించే పరిస్థితి ఉండదని పేర్కొంది. 2002 ఓటర్ల జాబితా, తుది 2025 ఓటర్ల జాబితా ఈసిఐ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని, వాటిని డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, లేదంటే ఈసిఐ నుంచి భౌతిక ప్రతులను పొందవచ్చని కూడా హైకోర్టు తెలిపింది. ఎస్ఐఆర్ నిర్వహణకు ఆధారంగా ఉపయోగిస్తున్న ఓటర్ల జాబితాల భౌతిక ప్రతులను పిటిషనర్లు 2026 మే వరకూ నిర్ణీత రుసుము చెల్లించి కోరవచ్చని కోర్టు పేర్కొంది.

# నేనేం తప్పు చేయకున్నా.. నన్ను బర్తరఫ్ చేశారు: కొండా సురేఖ

(మొదటి పేజీ తరువాయి)

బర్తఫ్ చేశారని, ఎఐసిసి ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ కు కూడా నా బాధంతా చెప్పుకున్నారని తెలియజేశారు. తనకూతురు ఇండిపెండింట్.. తనతో తనకు సంబంధం లేదని.. తన ఫ్యామిలీ తనది అని కొండా సురేఖ పేర్కొన్నారు.

తన బిడ్డ మాట్లాడితే తనను బాధ్యురాలిని చేస్తున్నారని.. తానేం చేయాలి? అని ప్రశ్నించారు. రాజీనామా చేయమని తనను అడగలేదని, తాను చేయలేదని చెప్పారు. రాజకీయాల్లోకి రావాలని తనకు కోరిక ఉందని, భవిష్యత్ కార్యాచరణపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని అన్నారు.

# హాలధారి.. అయోమయం.. రైతు బీమా ఉన్నట్లా! లేనట్లా.?

**మహబూబాబాద్:** మహబూబాబాద్ జిల్లాలో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం బీమా ప్రీమియం చెల్లించకపోవడంతో దిగులు పడుతున్నారు. ఆగస్టు 13వ తేదీతో ప్రీమియం చెల్లింపు ముగియడంతో రైతుబీమా ఉన్నట్లా, లేనట్లా అని కర్షకులు అయోమయానికి గురవుతున్నారు. రైతులకు అండగా ఉన్న ఈ పథకం ప్రశ్నార్థకంగా మారింది. బీమా గడువు గడిచి 17 రోజులు అయిపోయినప్పటికి రాష ట్రప్రభుత్వం ప్రీమియం బకాయిలు ఎల్ఐసీకి చెల్లించకపోవడంతో సమయం ముగిసిపోయింది. ఈ పథకంపై ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయకపోవడంతో ఇది కొనసాగుతుందా! లేదా? అనేది రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.రైతుల కుటుంబాలకు అండగా ఉండాలనే ఉద్దేశం తో 2018లో గత నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబీమా అమల్లోకి తెచ్చింది. రైతులు సహజమరణం పొందినా.. ప్రమాద వశాత్తు మరణించినా వారి కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం అందించే విధంగా ఈ పథకాన్ని రూపొందించారు. 18–59 ఏళ్ల వయస్సు ఉన్న రైతులకు బీమా వర్తించే విధంగా ఎల్ఐసీతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుని రైతు బీమా పథకాన్ని ప్రారంభించారు.రైతులు మరణించిన సమయంలో అన్ని సర్టిఫికెట్లు సక్రమంగా ఉంటే కేవ లం పది రోజుల్లో రైతు బీమా నగదు రై తు కుటుంబంలోని నామినీ




ఖాతాల్లో జమ అయ్యేవి. రైతు మరణించిన తర్వాత ఆపత్కాలంలో వారి కుటుంబానికి ఈ పరిహారం ఆదుకునేది. అలాం టి ఈ పథకం ఆగస్టు 13 అర్ధరాత్రితో ముగిసింది. ఆగస్టు 13 తేదీలోపే ప్రభుత్వం ఈ బీమా ప్రీమియం చెల్లించాల్సి ఉంది. అయితే ప్రభుత్వం చెల్లించకపోవడంతో 14వ తేదీ ఉదయం నుంచే ఈ పథకం గడువు ముగిసిపోయింది. ఇందిరమ్మ బీమా పథకం ప్రవేశపెట్టి ప్రతీ కుటుంబానికి బీమా సౌకర్యం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తామని ఇప్పటికే ప్రకటించారు. ఈ పథకం త్వరలోనే అమలు కానున్న నేపథ్యంలో రైతు బీమాను తొలగిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.జిల్లాలో రైతుబీమా పథకంలో 1,46,052 మంది రైతులు చేరారు. 2018 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు జిల్లాలో 5,644 మంది రైతులు చనిపోయారు. వారికి రైతు బీమా పథకం అమలు చేయగా, రూ.282.20 లక్షల బీమా పరిహారాన్ని రైతుల నామినీ ఖాతాలో జమ చేసిం ది. అయితే 2025–26లో 827 మంది రైతులు వివిధ కారణాలతో మృతి చెందారు. రైతు బీమా కోసం వారి కుటుంబాలు ఆర్జీ పెట్టుకుంటే ఆగస్టు 13వ తేదీ వరకు 726 మంది రైతులకు సెటిల్ చేసి బీమా పరిహారం రైతు కుటుంబాలకు అందించారు. ఇంకా 101 మంది రైతులకు భీమా పరిహారం అందలేదు. ఆ రైతులు కార్యాలయాల చుట్టూ బీమా పరిహారం కోసం తిరుగుతున్నారు. ఆ రైతులకు పరిహారం సెటిల్‌మెంట్ చేస్తారని వ్యవసాయాధికారులు చెబుతున్నప్పటికి ఆ పరిహారం.. అందుతుందా...? లేదా అనేది ఇప్పటి వరకు తెలియరాలేదు..?రైతు బీమా పథకం ఆగస్టు 13 అర్ధరాత్రి నుంచే ముగిసిన తర్వాత గత 14 నుంచి బీమా పథకం వర్తించదు. దాంతో రైతు కుటుంబాల పరిస్థితి ఏమిటని ప్రశ్నార్థకంగా మారింది. 14వ తేదీ తర్వాత బీమా చేసుకున్న రైతులు మరణిస్తే వారి పరిస్థితి ఏమిటనేది తెలియరావడం లేదు. అయితే రైతులు 14 తేదీ తర్వాత మరణిస్తే 13వ తేదీకి ముందే మృతి చెందినట్లు తప్పుడు ధ్రువపత్రాలు తెచ్చి రైతుబీమా కోసం దరఖాస్తు చేస్తారని అప్రమత్తంగా ఉం డాలని జిల్లా వ్యవసాయాధికారులు ఏఈవోలను హెచ్చరిస్తు న్నారు.రైతు మరణించిన తేదీని సంబంధిత అధికారులు ఇచ్చిన అధికారిక పత్రాలను, రికార్డులను కచ్చితంగాపరిశీలించాలని ఏఈవోలను ఆదేశించారు. ఇప్పటికైనా రైతు బీమా పథకం అమలు ఉన్నట్లా! లేదా అనేది? ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.2026–27 సంవత్సరంలో 827 మంది మృతి చెందగా 726 మందికి బీమాను సెటిల్ చేశారు. ఇంకా 101 మంది మిగిలి ఉన్నారు.

# కొండా సురేఖ ఎపిసోడ్.. నేటి పరిణామాలు ఎలా ఉండబోతున్నాయో: రాజాసింగ్



**హైదరాబాద్, సెప్టెంబర్ 3:** తెలంగాణ రాజకీయాల్లో సంచలనంగా మారిన మంత్రి కొండా సురేఖ వ్యవహారంపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందిస్తూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మధ్య నెలకొన్న రాజకీయ వివాదం ప్రస్తుతం హాట్‌టాపిక్‌గా మారిందన్నారు. ఈ వ్యవహారం ఢిల్లీకి చేరినట్లు వస్తున్న వార్తల నేపథ్యంలో రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొందని తెలిపారు. ఈరోజు(గురువారం) జరగనున్న ప్రెస్‌మీట్‌పై అందరి దృష్టి నెలకొందన్నారు. మంత్రి కొండా సురేఖ రాజకీయ భవిష్యత్తు ఎలా ఉండబోతోంది? కాంగ్రెస్ అధిష్ఠానం ఏదైనా చర్య తీసుకుంటుందా? లేక ఈ వివాదాన్ని అంతర్గతంగా పరిష్కరించుకుంటారా? అనే ప్రశ్నలు జోరుగా వినిపిస్తున్నాయని తెలిపారు. ఇవాల్టి పరిణామాలు ఎలా ఉండబోతున్నాయో చూడాలి అంటూ ఎమ్మెల్యే రాజాసింగ్ పేర్కొన్నారు.కాగా.. తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డిపై కొండా సురేఖ కుమార్తె అనుచిత వ్యాఖ్యలు, దీనిపై మంత్రి సమాధానం తీవ్ర చర్చకు దారి తీసిన విషయం తెలిసిందే. మంత్రి అంశం ప్రస్తుతం కాంగ్రెస్ హైకమాండ్ దృష్టికి చేరింది. ఈరోజు సురేఖ వ్యవహారంపై అధిష్ఠానం నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో సర్వాత్రా ఉత్కంఠ నెలకొంది.

# కొండా సురేఖ విషయంలో హైకమాండ్ నిర్ణయమే ఫైనల్: ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబర్ 03:** తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అంశంలో పార్టీ హైకమాండ్ నిర్ణయమే ఫైనల్ అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఆమె విషయంలో పార్టీ హైకమాండ్ వద్ద పూర్తి సమాచారం ఉందని అన్నారు. గురువారం హైదరాబాద్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి కేబినెట్ విస్తరణలో ఎవరికి చోటు ఉంటుందనేది పార్టీ హైకమాండ్ చూసుకుంటుందని తెలిపారు. హైకమాండ్ నిర్ణయానికి అందరూ కట్టుబడి ఉండాలని పార్టీ నేతలతోపాటు శ్రేణులకు ఆయన సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు పోరాటం చేసిన కార్యకర్తలకు న్యాయం జరగాలని ఈ సందర్భంగా పార్టీ అధిష్ఠానానికి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# చట్టబద్ధ దత్తత ప్రక్రియ తప్పనిసరి

**హైదరాబాద్ :** రాష్ట్రంలో బాలల సంరక్షణ కేంద్రాలు, సంక్షేమం, పునరావాసా నికి సంబంధించిన వ్యవస్థల పనితీరుకు సంబంధించిన వివరాలపై హైకోర్టు ఆరా తీసింది. అక్రమ దత్తతకు సంబంధించిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా చట్టబద్ధ దత్తత ప్రక్రియ తప్పనిసరని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం స్పష్టంచేసింది. 2 మాసాల నుంచి మూడేళ్ల వయసున్న చిన్నారులు అక్రమ దత్తతకు గురైనట్లుగా ఆరోపణలతోపాటు నమోదైన ఎఫ్ఐఆర్‌లలో అసలైన తల్లిదండ్రులను గుర్తించడంలో పోలీసుల వైఫల్యాన్ని న్యాయస్థానం ప్రశ్నించింది. ఈ మేరకు డీఎన్ఏ శాంపిల్స్ సేకరణ వంటి శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలంటూ హోంశాఖకు ఆదేశాలు జారీ చేసింది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలతో వారంలోగా నివేదికను దాఖలు చేయాలని ఆదేశించింది.ఇదీ కేసు నేపథ్యం : 2023లో దత్తత తీసుకున్న ఓ చిన్నరిని పోలీసులు స్వాధీనం చేసుకుని స్త్రీ, శిశు సంక్షేమ శాఖకు అప్పగించడాన్ని సవాల్ చేస్తూ నల్గొండ జిల్లా సూరారం మండలానికి చెందిన ఎం.వెంకన్న దంపతులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. దీనిపై విచారించిన సింగిల్ జడ్జి రూల్స్?కు విరుద్ధంగా జరిగిన దత్తతను అనుమతించలేమంటూ పిటిషన్‌ను




కొట్టివేయడంతో వెంకన్న అప్పీల్ చేశారు.ఈనెల 29కి విచారణ వాయిదా : ఈ పిటిషన్?పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం బుధవారం మరోసారి విచారణ చేపట్టింది. మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రుతి ఓజా, సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి విజయేందిర బోయిలు వర్చువల్?గా హాజరై సమాధానాలిచ్చారు. క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించి నివేదిక సమర్పించేందుకు సీనియర్ న్యాయవాది బి.మయూర్‌రెడ్డిని అమికస్ క్యూరీగా హైకోర్టు నియమిస్తూ విచారణను ఈ నెల 29కి వాయిదా వేసింది.291 సంక్షేమ గృహాలున్నాయి : ఈ సందర్భంగా హైకోర్టు ధర్మాసనం ప్రశ్నలకు మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రుతి ఓజా సమాధానమిస్తూ అనాథలను గుర్తించి సాయం అందిస్తున్నామని తెలిపారు. అన్ని జిల్లాల్లో సీడబ్ల్యూసీ కమిటీలను 2 నెలల్లో పూర్తిచేస్తామని కోర్టుకు విన్నవించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 291 బాలల సంక్షేమ గృహాలుండగా, అందులో ప్రైవేటు ఆధ్వర్యంలో 231, ప్రభుత్వ ఆధ్వర్యంలో 60 నడుస్తున్నాయన్నారు. నేరాలకు పాల్పడిన, శిక్ష పడిన బాలల కోసం ప్రత్యేకంగా 35 సంరక్షణ కేంద్రాలున్నాయని శృతి ఓజా కోర్టుకు తెలిపారు.ప్రత్యేక దత్తత కేంద్రాలు 17 : ఆరేళ్లలోపు పిల్లల కోసం ప్రత్యేక దత్తత కేంద్రాలు 17 ఉన్నాయని శృతిఓజా వివరించారు. అనాథలుగా, ఎవరైనా అప్పగించడం ద్వారా దొరికిన చిన్నారులను సీడబ్ల్యూసీ ముందు హాజరుపరచి, ప్రత్యేక దత్తత కేంద్రాల్లో ఉంచుతామన్నారు. నిబంధనల ప్రకారం సామాజిక దర్యాప్తు జరిపించి దత్తతకు అర్హులైనవారి వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేస్తామని ఆమె న్యాయస్థానానికి వివరించారుపిల్లల సంక్షేమాన్ని శిశు సంక్షేమ శాఖ చూసుకుంటుందని, కేసుల్లో దర్యాప్తును మాత్రమే తాము చేపడతామంటూ హైకోర్టుకు శిఖాగోయల్ తెలిపారు. తమ శాఖలో ఎస్సీ, ఎస్టీ పిల్లల సంక్షేమాన్ని చూస్తామని విజయేందిర బోయి వివరించారు.

# కొండా సురేఖపై కాంగ్రెస్ వేటు.. మంత్రి పదవికి రాజీనామా చేయాలని ఆదేశం!

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో కొన్ని రోజులుగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖపై కాంగ్రెస్ అధిష్ఠానం వేటు వేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఆమె కుమార్తె సుస్మిత పటేల్ చేసిన తీవ్ర విమర్శల నేపథ్యంలో, క్రమశిక్షణ చర్యల్లో భాగంగా మంత్రి పదవికి రాజీనామా చేయాలని సురేఖను హైకమాండ్ ఆదేశించింది. ఈ పరిణామంతో ఆమె కేబినెట్ నుంచి వైదొలగడం ఖాయమైపోయింది.గత కొంతకాలంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మిత పటేల్ చేస్తున్న వ్యాఖ్యలు, ఆరోపణలు పార్టీలో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. ఈ వ్యవహారంపై టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ విచారణ జరిపి,




అధిష్ఠానానికి ఒక నివేదిక సమర్పించింది. ఈ నివేదికను, రాష్ట్ర పార్టీ నేతల అభిప్రాయాలను తీవ్రంగా పరిగణించిన కాంగ్రెస్ పెద్దలు, కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తప్పించాలని నిర్ణయించారు.ఇందులో భాగంగా సాయం త్రంలో గా తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని కొండా సురేఖకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఒకవేళ ఆమె స్వయంగా తప్పుకోని పక్షంలో, తక్షణమే బర్తరఫ్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సూచించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి కొండా సురేఖ బర్తరఫ్‌కు సంబంధించిన సిఫార్సు లేఖ గవర్నర్‌కు చేరినట్లు కూడా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. వాస్తవానికి, ఇటీవల ఢిల్లీ పర్యటనకు వెళ్లి వచ్చిన కొండా సురేఖ దంపతులు, అక్కడి పరి ణామాలపై గురువారం మీడియా సమావేశంలో వివరణ ఇవ్వాలని భావించారు. అయితే, వారుదంపతులు, అక్కడి పరి ణామాలపై గురువారం స్పందించేలోపే అధిష్ఠానం ఈ కఠిన నిర్ణయం తీసుకోవడం రాజకీయ వర్గాల్లో కలకలం రేపింది. కొండా సురేఖ అనుచరులు, కార్యకర్తలు ఈ వార్తతో షాక్‌కు గురయ్యారు. మొత్తానికి, కొండా సురేఖ రాజీనామా చేస్తారా లేక బర్తరఫ్‌కు గురవుతారా అనే దానిపై సాయంత్రానికి స్పష్టత రానుంది.

# రాష్ట్రానికి పట్టిన శని కాంగ్రెస్

**మహబూబ్ నగర్ :**



రాష్ట్రంలోని అన్ని రంగాలను సర్వనాశనం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు పట్టిన శనిలా దాపురించిందని మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి ఆరోపించారు. జడ్చర్ల నియోజకవర్గం నవాబ్ పేట మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన బీఆర్ఎస్ రైతు గర్జనలో ఆయన మాట్లాడారు.సంక్షేమ పథకాలు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని లూటీ చేస్తుంది. అంతర్గత కుమ్ములాటలు,వాటాల పంచాయితీతో కాంగ్రెస్ పార్టీ రోడ్డున పడిందని విమర్శించారు. తెలంగాణ సొమ్ము ఢిల్లీకి మూటలు మోస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో అడ్మినిస్ట్రేషన్ కుప్పకూలింది.. కనీసం మంచినీళ్లు ఇవ్వడానికి ప్రభుత్వానికి చేతకావడం లేదని అన్నారు. కాంగ్రెస్ చేతిలో మోసపోయిన ప్రజలకు అండగా నిలిచేందుకు నిరసన కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు.రైతు సంక్షేమం కోసం కేసీఆర్ అనేక కార్యక్రమాలు చేపట్టారని వివరించారు. కేసీఆర్‌ను తిట్టడానికే రేవంత్ రెడ్డి మీటింగ్‌లు పెడుతున్నాడని తెలిపారు. కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుకుంటున్నారని అన్నారు.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ చేపడితే పనులు పూర్తి చేయకుండా పెండింగ్ పెట్టిందని దుయ్యబట్టారు.

# పెద్దపల్లిలో సింగరేణి ప్రాజెక్టులో ప్రమాదం.. ఐదుగురికి గాయాలు

**పెద్దపల్లి, సెప్టెంబర్ 3:** జిల్లాలోని రామగిరి సింగరేణి సంస్థ ఆర్జీ–3 ఏరియాలో ఉన్న అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టులో ప్రమాదం చోటుచేసుకుంది. నైట్ షిఫ్ట్ ముగింపు సమయంలో ఎయిర్ ట్యాంకర్ ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలడంతో అక్కడ పనిచేస్తున్న కార్మికులు భయాందోళనకు గురయ్యారు. ఈ పేలుడు ధాటికి మొత్తం ఐదుగురు కార్మికులు గాయపడినట్లు సమాచారం. వారిలో ఇద్దరు కార్మికులు అస్వస్థతకు గురికాగా, మరో ముగ్గురికి గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే తోటి కార్మికులు




అప్రమత్తమై గాయపడిన వారిని బయటకు తీసుకొచ్చారు. అనంతరం ఐదుగురు కార్మికులను చికిత్స నిమిత్తం గోదావరిఖని సింగరేణి ఏరియా ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆస్పత్రిలో బాధిత కార్మికులకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో భారీ శబ్దం వినిపించడంతో ప్రాజెక్టులో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.ఈ ఘద్రతా ప్రమాణాల అమలుపై కూడా పరిశీలన చేసే అవకాశం ఉంది. మరోవైపు గాయపడిన కార్మికుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులు పర్యవేక్షిస్తున్నారు. ప్రమాద ఘటనపై పూర్తి వివరాలు విచారణ అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది. సింగరేణి ప్రాజెక్టుల్లో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో ఈ ఘటనపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు తెలుస్తోంది

# ఉమ్మడి మెదక్ జిల్లాపై సీఎం రేవంత్ పగబట్టారు

**మెదక్, సెప్టెంబర్ 3:** జిల్లాలోని నర్సాపూర్ నియోజకవర్గంలో మాజీ మంత్రి హరీశ్ రావు పర్యటించారు. ఈ సందర్భంగా రెడ్డిపల్లి, మంతూరు గ్రామ శివారులో ఆగిపోయిన కాళేశ్వరం కాలువ పనులను మాజీ మంత్రి పరిశీలించారు. అక్కడే సెల్ఫీ దిగి సీఎం రేవంత్ రెడ్డికి పంపించారు. అనంతరం హరీశ్ మాట్లాడుతూ. ఉమ్మడి మెదక్ జిల్లాపై సీఎం రేవంత్ పగబట్టారని విమర్శించారు. ఈ ప్రభుత్వానికి పనులు చేయడం చేతకాదని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పోగానే మూడేళ్ల నుంచి కాళేశ్వరం కాలువ పనులు నిలిచిపోయాయని అన్నారు.మల్లన్నసాగర్ నుంచి 17 కిలో మీటర్ల టన్నెల్ పనులు దీ=హా హయాంలోనే 85 శాతం పూర్తి అయ్యాయని హరీశ్ చెప్పారు. కాళేశ్వరం 18, 19 ప్యాకేజీల తో సింగూరు ప్రాజెక్టు నింపుకోవడానికి ఆనాడు కేసీఆర్ ఆలోచన చేసి ఈ నిర్ణయం తీసుకున్నారని వివరించారు. ఈ నీటిని నిజాం సాగర్‌కు కూడా తీసుకెళ్లేలా ప్లాన్ చేశారని తెలిపారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాళేశ్వరం కాలువను గజం కూడా తవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వం చెరువులు, కుంటలు, చెక్ డ్యామ్‌లను కట్టలేదని విమర్శించారు.ఉమ్మడి మెదక్ జిల్లాకు కాంగ్రెస్ పార్టీ తీవ్ర అన్యాయం చేస్తోందని మాజీ మంత్రి అన్నారు. 5 లక్షల ఎకరాలకు నీరు అందించే సంగమేశ్వర



బసవేశ్వర పనులను నిలిపివేశారని అన్నారు. హల్దీ ప్రాజెక్టు, ఘనపురం ఆనకట్ట ఎత్తు పెంపు పనులను ఆపేశారని తెలిపారు. దుబ్బాకలో లిఫ్ట్ ఇరిగేషన్ పనులను 80 శాతం దీ=హా హయాంలో చేయగా కేవలం 20 శాతం పనులు కూడా ఇంకా పూర్తికాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్, రంగనాయక సాగర్ డెడ్ స్టోరేజీలకు చేరాయని అన్నారు. 50 కోట్ల రూపాయల నిధులు ఇస్తే 50 వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వొచ్చని.. కానీ ఒక్క రూపాయి ఇవ్వడానికి కూడా ఈ ప్రభుత్వానికి మనసు రావట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆగిపోయిన కాళేశ్వరం పనుల దగ్గర నుంచి సెల్ఫీ తీసి సీఎం రేవంత్ రెడ్డికి పంపించానని.. వెయ్యి రోజుల పాలనలో ఏమేం పనులు ఆగిపోయాయో అవన్నీ సీఎంకి పంపిస్తామని హరీశ్ తెలిపారు.

## టీటీడీ డిప్యూటీ ఈవో లోకనాథం అరెస్ట్




**తిరుపతి:** తిరుమల తిరుపతి దేవస్థాన డిప్యూటీ ఈవో లోకనాథం ఇంట్లో బుధవారం ఉదయం నుంచి ఏసీబీ అధికారులు చేపట్టిన దాడులు గురువారం ఉదయం ముగిశాయి. వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన సోదాల్లో పత్రాలు, బంగారం, వెండి, నగదు బయటపడ్డాయి. రూ. 5 కోట్ల విలువ ఆస్తులు, 2 కిలోల బంగారం, 6.5 కిలోల వెండి, రూ. 12 లక్షల నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. అటు టీడీడీ వర్గాలు, ఇటు ప్రజల్లో ఈ కేసు కలకలం రేపింది. అధికారులు లోకనాథంను అరెస్ట్ చేసి ఏసీబీ కార్యాలయానికి తరలించారు. నేడు నెల్లూరు కోర్టులో అతడిని హాజరుపరచనున్నట్లు సమాచారం. కల్తీ నెయ్యి కేసులో టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన్న విచారణలో వెల్లడైన విషయాల ఆధారంగా లోకనాథం (పై కేసు నమోదు చేశారు. ఏసీబీ అధికారుల తనిఖీల్లో వెలుగు చూసిన నగదు, బంగారం, వెండి, ఆస్తుల విలువను లెక్కిస్తున్నారు. వాటికి సంబంధించిన ఆదాయ వనరులపై ఆరా తీస్తున్నారు. వాటికి సంబంధించిన లెక్కలు ఉన్నాయా లేదా అక్రమంగా సంపాదించిందా అని దర్యాప్తు చేస్తున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయం ఖాయం

**విజయవాడ, సెప్టెంబర్ 03:** స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి అభ్యర్థుల విజయం ఖాయమని విజయవాడ ఎంపీ, టీడీపీ నేత కేశినేని చిన్ని ధీమా వ్యక్తం చేశారు. ఈ మేయర్ ఎన్నికల్లో కూటమి విజయం తథ్యమన్నారు. తాము 95 శాతంతో స్ట్రైక్ రేట్ చేయబోతున్నామని.. అందులో ఢోకా లేదని చెప్పారు. గురువారం విజయవాడలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విజయవాడలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని తెలిపారు. మన కలల రాజధాని అమరావతి, పోలవరం పూర్తి చేసుకుంటున్నామని చెప్పారు. యువతకి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా పని చేస్తున్నామని అన్నారు. ఇక్కడ మనకు పోటీ లేదని.. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి అభ్యర్థులకు ఢోకానే లేదని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ కోసం పనిచేసిన వారందరూ.. ఈసారి అదృష్టం వరిస్తుందని ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. మేయర్‌ని నేరుగా ప్రజలు ఎన్నుకునేలా సీఎం చంద్రబాబు నాయుడు ఓ చారిత్రాత్మక నిర్ణయాన్ని తీసుకున్నారని



తెలిపారు. డైరెక్ట్ మేయర్ ఎలక్షన్ అనేది సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలోనే జరిగిందని అన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ ఓ మేయర్ పదవి సాధించుకుందంటే.. డైరెక్ట్ ఎలక్షన్ ద్వారానే అని ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని వివరించారు. ప్రజల్లో తమ పట్ల అభిమానం అధికంగా ఉంటుందని చెప్పారు. మొట్టమొదటి డైరెక్ట్ మేయర్ పంచుమర్తి అనురాధ అని గుర్తు చేశారు. టీడీపీ అభ్యర్థిగా విజయవాడలో భారీ మెజారిటీతో ఆమె గెలుపొందారని అన్నారు. ఆ తర్వాత కొంతమంది వ్యక్తులు వచ్చి తాము డైరెక్ట్‌గా గెలవలేమని చెప్పారని పేర్కొన్నారు. దీంతో మేయర్ ఎన్నికపై కార్పొరేషన్‌లో కార్పొరేటర్ల ద్వారా ఇన్‌డైరెక్ట్ ఎలక్షన్‌గా నిర్ణయించారని తెలిపారు. మళ్ళీ చంద్రబాబు నాయుడు.. ప్రజల అభిప్రాయం మేరకే మేయర్ అని ప్రకటించారని చెప్పారు. ఈ ఎన్నికల ద్వారా చక్కటి అభ్యర్థులు వస్తారని.. గజిబిజి, గందరగోళం లేకుండా చక్కగా ఎలక్షన్ కూడా జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు. ఓ సాధారణ మహిళను ఎమ్మెల్సీగా తీసుకొచ్చాందింతో మేయర్ ఎన్నికపై కార్పొరేషన్‌లో ˊని చెప్పారు. టీడీపీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి లోకేష్, కూటమి ఆధ్వర్యంలో, ఎవరైతే పార్టీ కోసం కష్టపడుతున్నారో, ఎవరికైతే ప్రజల్లో మంచి పేరుందో.. అటువంటి వారినే అభ్యర్థులుగా నిలబెడతామని తెలిపారు. దసరా ఉత్సవాల నేపథ్యంలో ఇక్కడ ఎన్నికలు జరిగితే ఇబ్బంది వాతావరణం ఉంటుందన్నారు. నిజంగానే ఎలక్షన్లు దసరా సమయంలో ఉంటే, పోలీస్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ బిజీగా ఉంటారని పేర్కొన్నారు. ఈ అంశాన్ని పరిగణలోకి తోసు కోవాలని ఉన్నతాధికారులకు వినతి పత్రం అందజేశామన్నారు. దీనిపై ప్రభుత్వం నుంచి కూడా సానుకూల స్పందన వస్తుందని భావిస్తున్నట్లు ఎంపీ కేశినేని చిన్ని చెప్పారు..

# కొత్త పింఛన్లు, స్థానిక ఎన్నికలు.. మంత్రులతో లోకేశ్ కీలక చర్చ

**అమరావతి, సెప్టెంబర్ 3:** తెలుగుదేశం మంత్రులతో మంత్రి నారా లోకేశ్ బ్రేక్‌ఫాస్ట్ సమావేశం నిర్వహించారు. కొత్త పింఛన్లు, స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రధానంగా చర్చించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ అక్టోబర్ నెల నుంచి దశల వారీగా కొత్త ఫించన్లు ఇవ్వాలని మంత్రి లోకేశ్ అన్నారు. వచ్చిన దరఖాస్తులన్నింటినీ ఎప్పటికప్పుడు పరిష్కరించుకుంటూ కొత్త ఫించన్లు ఇవ్వాలని మంత్రులకు తెలిపారు. అలాగే, స్థానిక ఎన్నికలకు అంతా సిద్ధమవ్వాలని.. అన్ని స్థానాల్లో కూటమి అభ్యర్థుల్ని గెలిపించాలన్నారు. అక్టోబర్‌లోగా ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందని..ఎన్నికలు వాయిదా పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కోర్టు పెండింగ్‌లో ఉన్నవి కూడా త్వరితగతిన పరిష్కరించుకుని అన్నింటిలో ఎన్నికలు జరిగేలా ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి అన్నారు. తొలుత పురపాలికలు, తర్వాత ఎంపీటీసీ, జెడ్పీటీసీలు, ఆ తర్వాత పంచాయతీ ఎన్నికలు జరుగుతాయన్నారు. ఎన్నికలు వాయిదా పడాలన్న గొడ్డలి పార్టీ



కుయుక్తులు పని చేయవని చెప్పుకొచ్చారు. స్థానిక ఎన్నికలు వాయిదా పడితే ఫైనాన్స్ కమిషన్ నిధులు ఆగి రాష్ట్రానికి నష్టం జరగాలనే కుట్రతో గొడ్డలి పార్టీ ఉందని మండిపడ్డారు. అన్ని కోర్టు కేసులను త్వరితగతిన పరిష్కరించుకుని అనుకున్న సమయానికి ఎన్నికలు నిర్వహించి తీరుతామని తేల్చిచెప్పారు. విద్యా శాఖను లక్ష్యంగా చేసుకుని ప్రత్యర్థులు పన్నుతున్న కుట్రల పట్ల తనతో పాటు సంబంధిత మంత్రులూ అప్రమత్తంగా ఉండాలని మంత్రి లోకేశ్ సూచించారు. విద్య, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, సంక్షేమ శాఖలు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ కుట్రల్ని ధీటుగా తిప్పికొట్టాలని మంత్రి అన్నారు. మాట వినని అధికారుల్ని ఉపేక్షించేది లేదన్నారు. కొందరు అధికారుల పనితీరు శాఖకు, మంత్రికి చెడ్డపేరు తెచ్చేలా ఉంటే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలన్నారు. ఒకరిద్దరు అధికారుల తీరు వల్లే ఇటీవల కొన్ని సమస్యలు ఉత్పన్నమయ్యాయని చెప్పుకొచ్చారు. వైద్య రంగానికి సంబంధించి ఎక్కడ ఏ చిన్న పొరపాటు జరిగినా సోషల్ మీడియాలో ప్రభుత్వాన్ని తప్పు పడుతూ కొందరు ట్రోల్ చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి వాటిపైనా సూచించారు. సెప్టెంబర్ 9న అధినేత చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి అన్యాయంగా నిర్బంధించి 3ఏళ్లు అవుతుందని, నాటి దుశ్చర్య నుంచి ఎన్నో సవాళ్లు ఎదుర్కొని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న తీరు అందరికీ గుర్తు చేసేలా సెప్టెంబర్ 9న ఓ కార్యక్రమానికి రూపకల్పన చేద్దామన్నారు. ఎల్‌నినో ప్రభావం వల్ల నీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికలు, పొదుపు చర్యలతో సమస్యను అధిగమిద్దామని మంత్రులతో లోకేశ్ పేర్కొన్నారు.

## సర్కార్ కీలక అడుగు - ప్రైవేటు స్కూళ్లలో 25 శాతం ఉచిత ప్రవేశాలపై కమిటీ

ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం ఉచిత ప్రవేశాల మార్గదర్శకాల సవరణకు రాష్ట్ర స్థాయి కమిటీ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విద్యాహక్కు చట్టం 2009 సెక్షన్ 12(1)(సీ) ప్రకారం ఏపీలోని ప్రైవేట్ అన్-ఎయిడెడ్ పాఠశాలల్లో నిరుపేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు 25 శాతం ఉచిత ప్రవేశాలు కల్పించేందుకు ఉన్న మార్గదర్శకాలను సవరించే దిశగా సర్కార్? కీలక నిర్ణయం తీసుకుంది. సుప్రీంకోర్టు ఈ ఏడాది జనవరి 13న ఇచ్చిన తీర్పు ప్రకారం జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ జారీ చేసిన ఆదేశాలకనుగుణంగా ప్రస్తుత నిబంధనలను సవరించి, పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఛైర్‌పర్సన్‌గా 16 మంది సభ్యులతో కూడిన రాష్ట్ర స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జె. శ్యామలరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీకి పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ సమీమ్ అన్సారియా ఛైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తారు. సమగ్ర శిక్షా స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మెంబర్ కన్వీనర్‌గా ఉంటారు. విద్యాశాఖలోని వివిధ విభాగాల డైరెక్టర్లు, ఎన్టీఆర్ జిల్లా డీఈవో, బాపట్ల ఎంఈవోలతో పాటు న్యాయ సలహాదారులు, ఎన్జీఓ ప్రతినిధి, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ప్రతినిధి, చట్టం కింద ప్రవేశాలు పొందిన ఇద్దరు విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కమిటీలో సభ్యులుగా ఉండనున్నారు. ఆర్టీఈ చట్టం, ఏపీ ఆర్టీఈ నిబంధనలు, సుప్రీంకోర్టు తీర్పు, ఎన్‌సీపీసీఆర్ నిబంధనలను సమగ్రంగా అధ్యయనం చేయడం ఈ కమిటీ బాధ్యత. ఆన్‌లైన్ ద్వారా పారదర్శకంగా అడ్మిషన్ల ప్రక్రియ చేపట్టడం, సీట్ల వివరాలు వెల్లడించడం, ఫీజుల రీయింబర్స్‌మెంట్ తదితర అంశాలపై నూతన విధానాలను సిఫార్సు చేయనున్నారు.

## క్రెడిట్ చోరీ వ్యాధికి మొదటి రోగి జగన్:



**అమరావతి, సెప్టెంబర్ 3:** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి గుమ్మడి సంధ్యారాణి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గొడ్డలి పార్టీ అధినేత జగన్‌కు క్రెడిట్ చోరీ వ్యాధి బాగా ముదిరిపోయిందని.. వైద్యుడు కూడా లేని ఇలాంటి వ్యాధికి మొదటి రోగి జగనే అంటూ ఎద్దేవా చేశారు. ప్రభుత్వం ఏ ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేసినా, ఉదయం అవినీతి జరిగిందని... సాయంత్రం తన ఘనతని చెప్పుకుంటున్నారంటూ జగన్‌పై విరుచుకుపడ్డారు. మందుల డోస్ అయినా పెంచాలి లేదా, మాట్లాడటమైనా మానేస్తే ఆయనకే మంచిదంటూ హితవుపలికారు. రైతులు, మహిళలు పాలాభిషేకాలు, పాదాభివందనాలు చేస్తుంటే క్రెడిట్ చోరీ అని డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. వెలిగొండ, అల్లూరి సీతారామరాజు విమానాశ్రయం, గూగుల్ ఇలా ప్రతిదీ తన ఘనతగా జగన్ చెప్పుకోవటాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. 'జగన్‌కు ఉన్న క్రెడిట్ ప్రభుత్వ ఆస్తులు కొల్లగొట్టడం, తాకట్టు పెట్టడం, విధ్వంసం చేయటమే. అలాంటి క్రెడిట్‌లు కూటమి ప్రభుత్వానికి పొరపాటున కూడా అక్కర్లేదు. క్రెడిట్ చోరీ ఒక రాజకీయ జబ్బుగా మారింది.. దానికి మందు ప్రజలే వేస్తారు. ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ చదవడం కాదు.. మాట్లాడే ముందు ఆలోచించి మాట్లాడు. అభివృద్ధి చేయడం చేతకాకపోతే కనీసం చేసిన వాళ్లకు క్రెడిట్ ఇవ్వండి' అంటూ మంత్రి గుమ్మడి సంధ్యారాణి హితవుపలికారు.

# చంద్రబాబు అపర భగీరథుడు: పోలవరం జలాలకు పూజలు చేసి, జగన్‌పై విరుచుకుపడ్డ వర్మ

**కాకినాడ జిల్లా:** కత్తిపూడి సమీపంలో పోలవరం కాలువ జలా లకు పూజ చేసిన వర్మ పట్టిసీమ ప్రాజెక్టును తల పెట్టినప్పుడు జగన్ వెకిలి నవ్వులు నవ్వారని మండిపాటువైసీపీ హయాం లో పురుషోత్తపట్నం పనులను పక్కన పెట్టారని విమర్శఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నేత ఎస్వీ ఎస్ఎన్ వర్మ అపర భగీరథుడిగా అభివర్ణించారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ద్వారా పోలవరం జలాలను మళ్లించి ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని చంద్రబాబు సస్యశ్యామలం చేశారని ప్రశంసించారు. కాకినాడ జిల్లా కత్తిపూడి సమీపంలో పోలవరం ఎడమ కాలువ జలాలకు ఈరోజు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన వర్మ...



చంద్రబాబు చేపట్టిన పాదయాత్రలోనే పురుషోత్తపట్నం ప్రాజెక్టు ఆలోచన రూపుదిద్దుకుందని గుర్తుచేశారు. ఆ తర్వాత రూ. 1,650 కోట్ల అంచనా వ్యయ ంతో సీఎం చంద్రబాబు ఈ ప్రాజెక్టు ను వేగంగా పూర్తి చేశారని, పిఠాపు రంలోనే దీనికి శంకుస్థాపన జరిగిందని వివరించారు. ఈ ప్రాజెక్టు పనులను అడ్డుకోవడానికి, నిలిపివేయడానికి గతంలో వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఏకంగా కేంద్రానికి లేఖలు రాశారని మండిపడ్డారు. గతంలో పట్టిసీమ ప్రాజెక్టును తలపెట్టినప్పుడు జగన్ మోహన్ రెడ్డి వెకిలి నవ్వులు నవ్వారని, సుజల స్రవంతి ప్రాజెక్టును సైతం అడ్డుకుని ఉత్తరాంధ్రకు తీవ్ర ద్రోహం చేశారని నిప్పులు చెరిగారు. చంద్రబాబుకు ఎక్కడ మంచి పేరు వస్తుందోనన్న అసూయతోనే పురుషోత్తపట్నం పనులను వైసీపీ హయాంలో పక్కనబెట్టారని విమర్శించారు. పురుషోత్తపట్నం ప్రాజెక్టు వల్ల ఏలేరు ఆయకట్టు పరిధిలోని ఐదు నియోజకవర్గాల రైతులకు నిరంతర సాగునీరు అందుతుందని చెప్పారు. ఈ పథకం ద్వారా సుమారు లక్ష ఎకరాల్లో రెండు పంటలకు అవసరమైన నీరు సమకూరుతుందని హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం పురుషోత్తపట్నం నుంచి పోలవరం లెఫ్ట్ కెనాల్ ద్వారా 3,400 క్యూసెక్కుల నీరు అనకాపల్లికి చేరుకుందని, గ్రావిటీ ద్వారా తుని ప్రాంతానికి కూడా సాగునీరు సమృద్ధిగా వెళ్తోందని తెలిపారు.

## ఏపీ జెన్‌కోకు దక్కని సింగరేణి బొగ్గు ప్రభుత్వం ద్వారా లేఖ పంపే యోచన

**అమరావతి, సెప్టెంబర్ 3:** సింగరేణి గత రెండు నెలలుగా ఏపీ జెన్‌కోకు కేటాయించిన కోటా ప్రకారం బొగ్గు సరఫరాను నిలిపివేసింది. తెలంగాణలోని టీఎస్ జెన్‌కో, ఎన్‌టీపీసీలకు బొగ్గు సరఫరాకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉన్నందున, ఏపీ జెన్‌కోకు సరఫరాను నిలిపివేయాల్సి వచ్చిందని అధికారులు తెలిపారు. గతంలో కూడా బొగ్గు సరఫరా నిలిపివేతకు సంబంధించిన ఇలాంటి సమస్యనే ఏపీ జెన్‌కో కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా నిర్ణీత కోటాను సరఫరా చేసేందుకు సింగరేణి అంగీకరించింది. అయితే జులై నుంచి సరఫరా మళ్లీ నిలిచిపోయింది. ఏపీ జెన్‌కో ఉన్నతాధికారులు పరిస్థితిని వివరిస్తూ సింగరేణి మేనేజింగ్ డైరెక్టర్‌కు లేఖ రాసినప్పటికీ ఎటువంటి స్పందన రాలేదు. దీనివల్ల ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సింగరేణికి అధికారిక లేఖ పంపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. విద్యుత్ ఉత్పత్తిపై ప్రభావం: కేంద్ర మంత్రిత్వ శాఖ సింగరేణి నుంచి ఏపీ జెన్‌కోకు ఏటా 6.9 మిలియన్ మెట్రిక్ టన్నుల బొగ్గు కోటాను కేటాయించింది. జూన్ వరకు సింగరేణి కొంత బొగ్గును సరఫరా చేసినప్పటికీ జులైలో సరఫరా ఆగిపోయింది. ఈ ఏడాది



ఇప్పటివరకు 2 ఎమ్?ఎమ్?టీ బొగ్గు సరఫరా కావాల్సి ఉంది. అంతేకాకుండా సరఫరా చేసిన బొగ్గు అవసరమైన అధిక నాణ్యతతో కాకుండా తక్కువ నాణ్యతతో ఉంది. ఎల్?నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని థర్మల్ విద్యుత్ ఉత్పత్తిని గరిష్ట స్థాయికి పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. తెలంగాణలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు రోజుకు 30 రేకుల (రైలు వ్యాగన్ల) బొగ్గు అవసరం. ఉత్పత్తి ఈ అవసరాన్ని మించి ఉంటేనే ఏపీకి బొగ్గు సరఫరా చేస్తామని సింగరేణి చెబుతోంది. ప్రస్తుతం రోజువారీ ఉత్పత్తి 25 రేకులకు మించడం లేదు. ప్రత్యామ్నాయం వైపు: సింగరేణి సరఫరా చేసే అధిక-నాణ్యత గల బొగ్గుకు సమానమైన నాణ్యత కలిగిన బొగ్గు ఒడిశాలోని మహానది కోల్‌ఫీల్డ్స్ బెంగాల్‌లోని ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ వద్ద లభిస్తుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని, రాష్ట్రానికి కేటాయించిన కోటాలో సుమారు 60 శాతాన్ని సింగరేణి నుంచి ఈ రెండు ప్రాంతాలకు బదిలీ చేయాలని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖను కోరాలని అధికారులు నిర్ణయించారు. సింగరేణి నుంచి బొగ్గు సరఫరాలో అంతరాయం కారణంగా గత రెండు నెలలుగా రాష్ట్రం ఎమ్‌సీఎల్, ఈసీఎల్ నుంచి సేకరించిన బొగ్గుపై ఆధారపడాల్సి వచ్చింది.

## ఇలాంటి పోలీసులు ఉన్నందుకు ప్రభుత్వం సిగ్గుపడాలి



**అమరావతి :** గుంటూరు బాలిక మిస్సింగ్ కేసులో ఏపీ పోలీసులపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి పోలీసులు ఉన్నందుకు ప్రభుత్వం సిగ్గుపడాలంది. మూడు నెలలైనా బాలిక ఆచూకీ కనిపెట్టలేకపోయారు. ఇంత సాంకేతిక పరిజ్ఞానం ఉన్నా కూడా ఒక బాలిక ఆచూకీని కనిపెట్టలే కపోతున్నారా? అసలు మీరు విచారణ చేస్తున్నారంటే మేము నమ్మాలా? అని ప్రశ్నిం చింది. బాలికను రేపటిలోగా పరచాలని ఉన్నత న్యాయస్థానం డీజీపీకి ఆదేశాలు జారీ చేసింది.

Printed, Published & Owned by Rachakonda Printers & Publication's at P. Mahesh Goud Office address :-Dwaraka nagarRoad no:6 Plot : 101500079 RR dist, Hyderabad TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H. No:- 5-2-396 Venkateshwara colony Saheb nagar Rangareddy 500070 TELANGANA STATE. EDITOR : P. Mahesh Goud 9908 502 602 , PRGI NO:- TGTEL/26/A6429. EMAIL: youvavelugu@gmail.com https://epaper.yuvavelugu.com